# మరోసారి అవకాశమివ్వండి

**జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, డాక్టర్ సంజయ్ కుమార్**

జగిత్యాల రూరల్, నవంబర్ 22: గడిచిన ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశామని, తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల అర్బన్ మండలంలోని మోతె గ్రామంలో, జిల్లా కేంద్రంలోని 21, 5, 37 వార్డుల్లో డాక్టర్ సంజయ్ కుమార్ బుధవారం కార్నర్ మీటింగ్స్ నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ కార్యక్రమల గురించి వివరించారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బత్తుల రాజిరెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను సంజయ్ కుమార్ పరామర్శించారు. కార్యక్రమంలో జగిత్యాల పట్టణ, మండల, గ్రామ నాయకులు, మహిళలు, యువకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ సంజయ్ కుమార్‌కు గొర్రెపిల్లను అందిస్తున్న నాయకులు

## రాయికల్‌లో ఫ్లాగ్ మార్చ్



బీఎస్ఎఫ్ జవాన్‌ను సత్కరిస్తున్న నాయకులు

రాయికల్, నవంబర్ 22: పట్టణంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం శివాజీ విగ్రహం వద్ద నుంచి అంగడి బజార్, గాంధీ చౌక్ మీదుగా బీఎస్ఎఫ్ పోలీస్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శివాజీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న బీఎస్ఎఫ్ పోలీసులకు 4వ వార్డు కౌన్సిలర్ తురగ శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ నాయకుడు మోర రామ్మూర్తి పూలు చల్లి, స్వాగతం పలికి సన్మానించారు.

## ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తికి ఏడేండ్ల జైలు

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 22: అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు వ్యక్తులు మరణించడానికి కారుకుడైన వ్యక్తికి ఏడేండ్ల జైలు శిక్ష విధిస్తూ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు జడ్జి నీలిమ బుధవారం తీర్పువెలువరించారు. సీఎంఎస్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెగడపల్లి మండలం వెంగళాయిపేట గ్రామానికి చెందిన మత్స్యకారులు విద్యాకర్, తిరుపతి చేపలు పడుతూ జీవనం సాగిస్తున్నారు. వీరిద్దరూ కలిసి మ్యాకవెంకయ్యపల్లె గ్రామంలోని ఓ చెరువును లీజుకు తీసుకొని చేపల పెంపకాన్ని చేపట్టారు. చెరువు నుంచి చేపలు బయటకు కొట్టుకుని పోతున్నాయనే సమాచారం మేరకు విద్యాకర్, తిరుపతి మరికొంత మందిని తీసుకొని 2019, సెప్టెంబర్ 30న లీజుకు తీసుకున్న చెరువు వద్దకు వెళ్లారు. చేపల చెరువు నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుగా వలను అమర్చారు. పని ముగించుకొని ఇంటికెళ్లే క్రమంలో చెరువు కట్ట మీద మ్యాక బ్రహ్మానందరెడ్డి అనే వ్యక్తి తన పొలానికి నీళ్లు పారించేందుకు చెరువులో కరెంట్ మోటరు పెట్టి అక్రమంగా విద్యుత్ కనెక్షన్ తీసుకొన్నాడు. మోటర్‌కు అమర్చిన కరెంట్ వైర్లను నిర్లక్ష్యంగా చెరువు కట్టపై నుంచి తన పొలం వరకు వేసుకున్నాడు. చెరువు కట్టపైనుంచి వెళ్లిన విద్యాకర్, తిరుపతికి కరెంట్ షాక్ రావడంతో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ విద్యాకర్, తిరుపతిని దవాఖాకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు. వారి మృతికి కారణమైన బ్రహ్మానందరెడ్డిపై తగిన చర్యలు తీసుకోవాలని మృతుడు విద్యాకర్ భార్య పిట్టల మేఘ ఫిర్యాదు మేరకు పెగడపెల్లి పోలీసులు బ్రహ్మానందరెడ్డిపై కేసు నమోదు చేశారు. కాగా బుధవారం పీపీ మల్లికార్జున్ , సీఎంఎస్, కోర్టు డ్యూటీ అధికారులు సాక్ష్యలను కోర్టులో ప్రవేశపెట్టి నేరాన్ని రుజువు చేయడంతో బ్రహ్మానందరెడ్డికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు జడ్జి జీ నీలిమ బుధవారం తీర్పునిచ్చారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ మల్యాల అప్పటి సీఐ, ఎస్ఐలు కిశోర్, జీవన్, సీఎంఎస్ ఎస్ఐ రాజు నాయక్, కోర్టు కానిస్టేబుల్ సాగర్, సీఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్‌ను ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అభినందించారు.



మంత్రికి రూ.లక్ష విరాళాన్ని అందజేస్తున్న జడ్పీటీసీ

## మొదటి శాలరీ.. కొప్పుల ఈశ్వర్‌కు విరాళం

**బీఆర్ఎస్ అభ్యర్థికి రూ.లక్ష విరాళం అందించిన యువకుడు**

ధర్మపురి, నవంబర్ 22: ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్‌కు ఓ అభిమాని రూ.లక్ష విరాళం అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామానికి చెందిన బాధినేని అశోక్ ఇటీవల ఉద్యోగం కోసం ఆస్ట్రేలియా వెళ్లాడు. అక్కడ ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తూ తనకు వచ్చిన మొదటి శాలరీ రూ.లక్షను ఎన్నికల ఖర్చు కోసం తన పెదనాన్న, బుగ్గారం జడ్పీటీసీ బాధినేని రాజేందర్ చేతుల మీదుగా గోపులాపూర్ ప్రజా ఆశీర్వాద యాత్రలో ఉన్న మంత్రి ఈశ్వర్‌కు అందజేశారు.

# దేశంలో అన్ని రంగాల్లో తెలంగాణదే అగ్రస్థానం



హబ్సీపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ వసంత, రాధిక

**జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత.. పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం**

జగిత్యాల రూరల్, నవంబర్ 22: రాష్ట్రం అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ అన్నారు. బుధవారం హబ్సీపూర్, సంగెంపల్లి, అనంతారం, గుట్రాజ్‌పల్లె గ్రామా ల్లో దావ వసంత, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సతీమణి రాధిక స్థానిక నాయకులతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్య, వైద్యం, ఐటీ, వ్యవసాయం తదితర రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని అన్నారు. జగిత్యాల నియోజక వర్గ అభివృద్ధికి అహర్నిషలు డాక్టర్ సంజయ్ కుమార్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో సర్పంచులు మారు రాజేశ్వర్ రెడ్డి, విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాల ముకుందం, చేని సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



అర్పల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

## సంజయ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

సారంగాపూర్, నవంబర్ 22: సారంగాపూర్, బీర్‌పూర్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కోల జమున, జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, జిల్లా కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, రైతు బంధు సమితి సభ్యులు కొల్ముల రమణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుర్రాల రాజేందర్ రెడ్డి, నారపాక రమేశ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్లు కోల శ్రీనివాస్, మేరుగు రాజేశం, విండో చైర్మన్లు ఏలేటి నర్సింహా రెడ్డి, మల్లారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీర్‌పూర్ మండలంలోని చిత్రవేని గూడెంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

**Format C-1**

**Declaration about Criminal Cases :**

*(as per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme cour of in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)*

Name and addres of Candidate : **M. SANJAYKUMAR S/o. HANMANTHARAO**
Aged 61 Years, R/o. 1-113, ANTHARGAM (V), JAGTIAL MANDAL, JAGTIAL DISTRICT OF TELANGANA STATE

Name of the political party : **BHARAT RASHTRA SAMITHI PARTY (BRS)**

Name of the Election : Legislative Assembly Elections (MLA)

Name of the Constituency : **JAGTIAL (21)**

I, **M. SANJAYKUMAR** a candidate for the above-mentioned election declare for public information the following details about my criminal antecedents :

| Sl. No. | Pending Criminal Cases | | Details about cases of conviction of Criminal Cases | |
|---|---|---|---|---|
| | Case No. and Status of Case | Section (s) of Acts concerned and brief description of offence (s) | Name of the Court & date (s) of Order (s) | Description of offence (s) & Punishment imposed. |
| 01 | NIL | NIL | NIL | NIL |

Sd/- M. SANJAYKUMAR, 21-JAGTIAL ASSEMBLY CONSTITUENCY CANDIDATE